నిత్యం వాహన తనిఖీలు నిర్వహించాలి

• ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

పాలకవీడు, నవంబర్ 20: పాలకవీడు పోలీసు స్టేషన్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం పలు కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలను పరిశీలించారు. నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టాలని, గ్రామాల్లో కార్డెన్ సెర్చ్‌లు నిర్వహించాలని, పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, అంతర్రాష్ట్ర సరిహద్దు ఉన్నందున నిఘా పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, ఎస్సై లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

చివ్వెంల, నవంబర్ 20: ఈ నెల 29న సూర్యాపేటలోని గాంధీ పార్కులో నిర్వహించనున్న సీపీఎం బహిరంగ సభకు రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వేల్పుల వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బహిరంగ సభ ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇట్టమల్ల స్టాలిన్, పార్టీ సీనియర్ నాయకులు ఇట్టమల్ల ఏసోబు, పల్లేటి వెంకన్న, బచ్చలకూర రామ్‌చరణ్, వినోద్, సులేమాన్, వెంకయ్య పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్: ఈ నెల 29, 30, డిసెంబర్ 1న నిర్వహించనున్న సీపీఎం జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండలంలోని చీదెళ్ల, తంగెళ్లగూడెం గ్రామాల్లో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మడ్డి అంజిబాబు, కొండమీది రాములు, గుర్రం గోపాల్, లింగయ్య, చంద్రయ్య, రామారావు, కాశయ్య, తిరుపతమ్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: సూర్యాపేటలో ఈ నెల 29న జరిగే సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తుర వీరయ్య, వెంకన్న, తిరపతయ్య, అక్కమ్మ, సావిత్రి, సుభద్ర పాల్గొన్నారు.

అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

మఠంపల్లి, నవంబర్ 20: అర్హులందరికీ తక్షణమే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా స్థానిక సిమెంట్ పరిశ్రమల్లో ఈ ప్రాంతంలోని వారికే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

రేషన్‌కార్డులు లేక ఇబ్బందులు

మేళ్లచెర్వు: అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టిపు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమావేశంలో ఎల్లయ్య, జాని, సైదులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన సభ కరపత్రం ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌లో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్, నవంబర్ 20: హైదరాబాద్‌లో డిసెంబర్ 1న జరగనున్న మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అన్నారు. బుధవారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి మాలలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాములు, నాగయ్య, సైదులు, రవి, జ్ఞానయ్య, నరసింహారావు, కోటయ్య, అరుణ్, రాంబాబు పాల్గొన్నారు.

బీసీల సమరభేరిని విజయవంతం చేయాలి

సూర్యాపేట టౌన్, నవంబర్ 20: బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీర బోయిన లింగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 25న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే బీసీల సమరభేరి సభ కరపత్రాలను బుధవారం స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి బీసీ ప్రధాన మంత్రి ఉండి కూడా బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. 25న జరిగే సమరభేరి సభలో బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జన సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తగుళ్ల జనార్ధన్, కోల కరుణాకర్, పోలోజు మహేష్‌చారి, పరాల సాయికుమార్, రమేష్‌కుమార్, నరేష్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులది త్యాగాలతో కూడిన చరిత్ర

• సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్, నవంబర్ 20: కమ్యూనిస్టులది త్యాగాల చరిత్ర అని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వేడుక కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీడిత ప్రజల కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కమ్యూనిస్టులదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రమేష్, వెంకన్న, సరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, VENKAT REDDY KAKURALA, R/o. 4-83, Kothagudem, Madugulapalli, Nalgonda-508 374, TS. Changed My Name as VENKAT REDDY KAKULARAPU, S/o. Mutha Reddy Kakularapu. NT-326804

★I, MUTHA REDDY KAKURALA, R/o. 4-83, Kothagudem, Madugulapalli, Nalgonda-508 374, TS. Changed My Name as MUTHA REDDY KAKULARAPU, S/o. Anthi Reddy Kakularapu. NT-326804

★I, LAXMAMMA KAKURALA, R/o. 4-83, Kothagudem, Madugulapalli, Nalgonda-508 374, TS. Changed My Name as LAXMAMMA KAKULARAPU, W/o. Mutha Reddy Kakularapu. NT-326804

★I, DEEPTHI KAKURALA, R/o. 4-83, Kothagudem, Madugulapalli, Nalgonda-508 374, TS. Changed My Name as DEEPTHI KAKULARAPU, W/o. Venkat Reddy Kakularapu. NT-326804

INDUSIND BANK
CFD LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
Ashok Leyland
Bada Dost I4 LS FSD BS VI
Model 2024
TG29T0248
Cell No. 9848816816
D No.797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad-508206

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899. NT-338964-All

మీకు బాగావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777190 | తుంగతుర్తి : 9182777638

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 20: పదో తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డీఈవో అశోక్‌తో కలిసి ఎంపీవోలు, కస్తూర్బా పాఠశాలల ప్రిన్సిపాల్స్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో పదో తరగతి పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో వంద శాతం ఫలితాలతో పాటు ప్రతి విద్యార్థి కనీసం 70 శాతం మార్కులు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, డిసెంబర్ చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలని, ప్రాక్టికల్ టెస్టులు వారానికి ఒకరోజు నిర్వహించాలన్నారు. ఫిబ్రవరి 28 నాటికి ప్రీ ఫైనల్ పరీక్షలు పూర్తి చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. సమీక్షలో జిల్లా అధికారులు పద్మజ, లత, జగదీశ్వర్‌రెడ్డి, కళారాణి, శ్రావణ్, జనార్ధన్ పాల్గొన్నారు.

వేడుకలను విజయవంతం చేయాలి

ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర వాహనాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆటపాటల రూపంలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో సుదర్శన్‌రెడ్డి, డీఐఈ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో గ్రామీణ విశ్లేషణ కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న కేవీకే శాస్త్రవేత్తలు, విద్యార్థులు

గరిడేపల్లి, నవంబర్ 20: గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థినులు బుధవారం గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో గ్రామీణ విశ్లేషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మౌలిక వసతులు, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, భూమి విస్తీర్ణం, జనాభా సంఖ్య, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలు తదితర పూర్తి వివరాలతో గ్రామీణ విశ్లేషణ పటం ద్వారా అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్శ్, తహసీల్దార్ కవిత, ఎంపీడీవో సరోజ, ఏవో ప్రియతం, రైతులు పాల్గొన్నారు.

నిద్రమాత్రలు మింగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కోదాడ రూరల్, నవంబర్ 20: కోదాడలోని భవానీ నగర్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబ సభ్యులు, పోలీసులు తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం ఆత్మహత్యాయత్నం చేశాడు. బాధితుడు, బంధువుల కథనం ప్రకారం.. భవానీ నగర్‌కు చెందిన సదరు వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉండగా, గత కొంతకాలంగా ఆస్తి పంపకాల విషయంలో పెద్ద భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై భార్య మేళ్లచెర్వు, కోదాడ పట్టణ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేసింది. ఆస్తి తన పేరు మీద రాయాలని వేధింపులకు గురి చేస్తోందని ఆరోపిస్తూ బాధితుడు సెల్ఫీ వీడియో విడుదల చేసి నిద్రమాత్రలు వేసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. బంధువులు గుర్తించి కోదాడ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స అందిస్తున్నారు.

ఐఏఎల్ మహాసభలను జయప్రదం చేయాలి

కోదాడ కోర్టు ఆవరణలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లాయర్లు

కోదాడ టౌన్, నవంబర్ 20: వరంగల్‌లో ఈ నెల 30, డిసెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఏఎల్) 2వ రాష్ట్ర మహాసభల్లో కోదాడ నుంచి లాయర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు కోరారు. బుధవారం కోదాడ కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారు రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. న్యాయవాద వృత్తిలో ఎదురవుతున్న సవాళ్లు, లాయర్లపై జరుగుతున్న దాడులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి తీర్మానాలు రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్‌రెడ్డి, కాకర్ల వెంకటేశ్వరరావు, పాలేటి నాగేశ్వరరావు, ఉసిరికాయల రవికుమార్, సంఘం జిల్లా బాధ్యులు దొడ్డ శ్రీధర్, గోవర్ధన్‌తో పాటు కోడూరు గోవర్ధన్, కోడూరు వెంకటేశ్వరరావు, తాటి మురళి, సెగ్గెమ్ వెంకటాచలం, ఆవుల మల్లికార్జునరావు, పెద్దబ్బాయి, సామా నవీన్, కానుగ మురళి, సుల్తాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సూర్యాపేట మండలాధ్యక్షుడిగా నవీన్

సూర్యాపేట రూరల్, నవంబర్ 20: జిల్లా కేంద్రం సూర్యాపేటలోని డాక్టర్ జగ్జీవన్‌రాం భవన్‌లో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సూర్యాపేట మండలాధ్యక్షుడిగా తాటిపాముల నవీన్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా అధికార ప్రతినిధిగా కాటేపల్లి సందీప్, ప్రధాన కార్యదర్శిగా నోముల మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎర్ర వీర స్వామి మాదిగ, ములకలపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి మండలాధ్యక్షుడిగా మల్లేశ్

మఠంపల్లి: ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా మఠంపల్లికి చెందిన కాటిపల్లి మల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కారాకుల నర్సయ్య మాదిగను బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావూరి విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దైదా రాయలు, ప్రసాద్, జయరాజు, సందీప్, నాగరాజు, మట్టయ్య, వీరస్వామి, సైదులు, గోపయ్య, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం

నాగారం, నవంబర్ 20: ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన తుంగతుర్తి డివిజన్ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న దుర్మార్గపు విధానాలతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుంటి సాకులు చెప్పకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం తుంగతుర్తి డివిజన్ కమిటీ కార్యదర్శిగా పేర్ల నాగయ్య, సహాయ కార్యదర్శిగా గొడ్డలి నర్సన్న, సభ్యులుగా వేర్పుల లక్ష్మయ్య, వేర్పుల పరశురాం, కందుకూరి కొండయ్యతో పాటు ఇద్దరు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, నాయకులు మామిడి సుధాకర్, మల్లేశ్, భాస్కర్, రాయల్‌రాజ్, వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మఠంపల్లి, నవంబర్ 20: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్సై రామాంజనేయులు అన్నారు. బుధవారం మఠంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించగా, ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

• విరిగిన బాలుడి కాలు

మేళ్లచెర్వు, నవంబర్ 20: మండల కేంద్రంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద బుధవారం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఓ బాలుడికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మల్లారెడ్డిగూడెం కూడలి వద్ద లారీ యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో ఎదురుగా వచ్చిన స్కూటీని ఢీకొట్టింది. దీంతో స్కూటీ మీద నుంచి కిందపడి రాచమడుగు మల్లికార్జునరావు, చంద్రశేఖర్‌రావు అనే ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా, రోహిత్ అనే బాలుడి కాలు విరిగింది. కుటుంబ సభ్యులు బాలుడిని చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కోదాడ రూరల్, నవంబర్ 20: కోదాడ పట్టణ పరిధి బాలాజీ నగర్‌లోని కె.ఆర్.ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఎంఏ తెలుగు, ఎంఏ రాజనీతి శాస్త్రం కోర్సులకు సంబంధించి మేనేజ్‌మెట్ల సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చందా అప్పారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 95022 95063, 99492 94957 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

పెన్‌పహాడ్, నవంబర్ 20: పెన్‌పహాడ్ ఎస్సైగా కస్తాల గోపీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

23న మాదిగల ఆత్మీయ సమ్మేళన సభ

పెన్‌పహాడ్, నవంబర్ 20: ఈ నెల 23న నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ చింత వినయ్‌బాబు కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో యాతాకుల రాజన్న, ఎర్ర వీరస్వామి, ముల్కలపల్లి రవి, వెలుగూరి రాజు, నరేష్, శ్రీనివాస్, అంజయ్య, వెంకన్న పాల్గొన్నారు.

రేపు గాలికుంటు టీకాలు కార్యక్రమం

కోదాడ రూరల్, నవంబర్ 20: కోదాడ మున్సిపాలిటీ పరిధిలో పశువులకు 22వ తేదీన గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పశువులను ఇంటి వద్దనే ఉంచి అధికారులకు సహకరించాలని కోరారు.

ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలి : ఏసీ రాంబాబు

అర్వపల్లి, నవంబర్ 20: రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి 17 శాతం లోపు తేమ ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం అడివెంలలోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి, ఏఈవో సత్యం, సెంటర్ ఇన్‌చార్జి విక్రమ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తిరుమలగిరి నవంబర్ 20: తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు వేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

నిరుద్యోగులకు అండగా జిల్లా గ్రంథాలయం

• గ్రంథాలయ చైర్మన్ రామారావు

ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

సూర్యాపేట టౌన్, నవంబర్ 20: ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించేందుకు కావాల్సిన పోటీ పరీక్షల పుస్తకాలను అందిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్ర గ్రంథాలయం అండగా నిలుస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో చదివి ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 36 మందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సెక్రటరీ బాలమ్మ, ఇన్‌చార్జి శ్యాంసుందర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, పొనుగోటి నిర్మల, రోజ, వెంకట్, నాగేశ్వర్‌రావు, విజయభాస్కర్, బాలాజీనాయక్, రంగారావు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి

సాధన సమితి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న సంక్షేమాధికారి నరసింహారావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 20: దివ్యాంగులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ అధికారి నరసింహారావు అన్నారు. స్థానిక మిర్చియార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్యాపేట దివ్యాంగుల హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమితి జిల్లా అధ్యక్షుడు వీరమల్ల యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి జయకృష్ణ, ఏలే జానయ్య, బెంజారపు బిక్షపతి, గొర్రెముచ్చు రవి, గాజుల రాము, కొరివి సైదులు, కుర్రి నాగయ్య, ఉప్పనపల్లి సైదులు, శ్యామల నగేష్, అపూర్వ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి, వీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జహీర్ బాబా, ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి లింగయ్య, టీఆర్ఎస్‌వీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నయూమ్, బీవీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్, జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కనుల పండువగా అయ్యప్ప మండల పూజ

మండల పూజా మహోత్సవంలో పాల్గొన్న మాలధారులు

నేరేడుచర్ల, నవంబర్ 20: నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం మండల పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత పాత రామాలయం నుంచి కలశాలను మేళతాళాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీఠం పైన అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి 18 మెట్లు నిర్మించారు. గురుస్వాములు చిన్నపల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీను, ఐల శ్రీను ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు.ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలకసరిత, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్లు నాగవేణి, సాయి, లలిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్, వల్లంశెట్ల రమేశ్ బాబు, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, మత్స్యశాఖ చైర్మన్ పేరబ